# “దేవా, కరుణించుము!”

## లూకా 18:9-14, పరిశీలన

పరిసయ్యుడు, సుంకరి ఉపమానాన్ని బైబిలు స్కూలు టిచర్ తన విద్యార్థులైన బాలబాలికలకు యిలా చదివి వినిపించింది:[1]

> తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన [ప్రభువైన యేసు] ఈ ఉపమానము చెప్పెను. – ప్రార్థనచేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి – దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించు చుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్ను లెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు – దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. అతని కంటే ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను (లూకా 18:9–14).

పరిసయ్యునిలా అతిశయాన్ని మాని సుంకరిలా దీనమనస్సును కలిగియుండాలని ఆ టీచరు పిల్లలకు వివరించింది. ఆమె ముగించిన తరువాత ప్రార్థనకు తరగతిని నడిపించి యిలా అంది: “ప్రభువా, పరిసయ్యునిలా మేము ఉండనందుకు మీకు వందనములు ...” సరిగ్గా చేయడానికి ఒకరు ప్రయత్నించేటప్పుడు, పరిసయ్యుడు చేసిన తప్పే చేసే అవకాశముంది.

చిన్న నాటినుండి మనలో అనేకులు పరిసయ్యుడు – సుంకరిల ఉపమానాన్ని వినే ఉంటాం. అయినా మనం దానిలోని సత్యాలను తిరిగి గుర్తుచేయవలసిన పరిస్థితిలో ఉన్నాం. ఈ ఉపమానంలో ఉద్దేశింపబడిన ఒకటి రెండు పాఠాలను మనం ఎరుగకుండే అవకాశం కూడా ఉంటుంది. లూకా 18:9–14ను చదివేటప్పుడు సవాలును ఎదుర్కొన సిద్ధంగా ఉందాం.

## రెండు వ్యక్తిత్వాలు

ప్రభువు తెలిపిన ఉపమానాల ఉద్దేశం వెంటనే తేటగా ఉన్నట్టు అన్నివేళలా కన్పించదు కాని, ఈ సందర్భంలో, యిది లేఖన భాగంలో తేటగా చెప్పబడింది: “తామే నీతిమంతులమని తమ్మును నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో” ఆయన ఈ ఉపమానము చెప్పెను (9 వ.). ఈ ఉద్దేశాన్ని ప్రభువు తన సంక్షిప్తమైన ముగింపులో

తిరిగి యిలా సూచించారు: “తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను” (14బి వ.).[2]

తన్ను తాను హెచ్చుంచుకొనువానికి ఉదాహరణగా ప్రభువు పరిసయ్యుని ఉపయోగించారు. తగ్గించుకొనువానికి ఉదాహరణగా ఆయన సుంకరిని ఉపయోగించారు. వీరిద్దరిని ఏరి తీసికొనడంలో, యూదుల సమాజంలో ఉత్తర దక్షణ ధృవాలకు ప్రతినిధులుగా ఉంటారు: పరిసయ్యుడు నైతికంగాను, మతపరంగాను, సాంఘీక నిచ్చనలో పైకొనన నిలిచియుంటే, సుంకరి దాని అడుగున నిలుస్తాడు.[3] ఈ ఉపమానం గాఢంగా మనస్సుకు హత్తుకోవాలంటే, ఈ ఇద్దరిని గూర్చి మనకు కొంత తెలిసియుండడం అవసరం.

## వ్యక్తిత్వం నెం. 1: పరిసయ్యుడు

ప్రారంభంనుండి మొదలెడదాం. “ప్రార్థించుటకు యిద్దరు మనుష్యులు దేవాలయ మునకు వెళ్లిరి” (10ఎ వ.). దేవాలయమును “ప్రార్థన మందిరముగా” దేవుడు ఉద్దేశించాడు (లూకా 19:46).[4] ప్రార్థించడానికి యూదుల స్త్రీ పురుషులు రోజుకు ముమ్మారు దేవాలయానికి వెళ్లేవారు.[5] వీటిలో రెండు సార్లు బలులు అర్పించబడు చుండినప్పుడు జరుగుతాయి.[6] ప్రార్థించడానికి స్త్రీ పురుషులు స్త్రీల ప్రాంగణంలో కూడతారు; అయితే పురుషులు, కావాలని కోరుకుంటే, ఇశ్రాయేలీయుల ప్రాంగణంలోనికి వెళ్ళడం ద్వారా దహన బలులు అర్పించే పీఠాన్ని చేరుకోవచ్చు.[7] ప్రార్థించడానికి యిద్దరు మనుష్యులు దేవాలయానికి వెళ్లారనడంలో ఆశ్చర్యం లేదు.

ఆ యిద్దరిలో ఒకడు “పరిసయ్యుడు” (10బి వ.). మరల, ప్రార్థించడానికి పరిసయ్యుడు దేవాలయంలోనికి వెళ్లాడనడంలో వింతలేదు. మత సంబంధమైన వైదిక కార్యకలాపాల్లో బహుగా నిష్టగలవారు పరిసయ్యులు.[8]

సువార్త రచనలను బాగా ఎరిగినవాళ్ళకి అందులో పరిసయ్యులు నాయకులుగా చిత్రింపబడినట్టు విదితమే. అయితే ఈ ఉపమానాన్ని పూర్తిగా గ్రహించడానికి, పరిసయ్యులు[9] ఉదాత్తమైన ఉత్తమమైన గౌరవ ప్రదమైన విషయాలకు రక్షకులుగా యూదులు భావించినట్టు తెలుసుకోవాలి, వారు దేవుని సేవించడంలో ఎంతో నిష్ట చూపుతారు. “పైగా వారు అతిపవిత్రమని ఎంచే ఆచారాలను రక్షించడంలో చాలా శ్రద్ధను చూపుతారు.” మునుపటి పాత ధోరణలను గౌరవించని ఈ కాలంలో, పరిసయ్యులు దృఢంగా నిలిచి ఉంటారు.

11, 12 వచనాలలో తమ్మును తాము హెచ్చించుకునే పరిసయ్యుని స్థితిని గూర్చి సందేహింప నవసరంలేదు. తానే సక్రమమైనవాడని, ఉన్నత స్థాయి నైతిక సూత్రాలున్నాయని: అన్యాయస్థుడుకాడని; తన లావాదేవీలన్నిటిలో యథార్థపరుడని, చోరుడుకాడని తనకు తానే ఊహించుకొంటూ ఉంటాడు.[10] తాను వ్యభిచారికాడని, వివాహపు బంధానికి కట్టుబడియుంటాడని తన నమ్మకం. పైగా, అతడు దేవుని ధర్మవిధులను తూచా తప్పక పాటిస్తానని నమ్ముతాడు. వాస్తవానికి, ధర్మశాస్త్రం విధించినవాటిని అధిగమించి పోతాడు:[11] ప్రాయశ్చిత్త దినమున సంవత్సరానికి ఒకసారి ఉపవాసాన్ని ధర్మవిధులను నియమించింది (లేవీ. 16:29, 30[12]); అయితే పరిసయ్యులు

ప్రతి ఏట 104 సార్లు ఉపవాసముండేవారు (ప్రతి సోమవారం, గురువారం[13]; మత్తయి 6:16 చూడు). మరల, ధాన్యము, ద్రాక్షారసము, నూనే, మందలలో దశమ భాగాన్ని ధర్మశాస్త్రం ఆజ్ఞాపించింది (ద్వితీయో. 14:22, 23); పరిసయ్యులైతే, తమకు కలిగియున్నవాటిలో, కడకు పుదీనాలో సోపులో, జీలకర్రలో కూడా పదియవ వంతునిస్తారు (మత్తయి 23:23).

పరిసయ్యుని నీకు పొరుగువానిగా కలిగియుండడంలో నీకు యిబ్బంది ఉండదు. అతడు స్థిరుడైన పౌరుడు, మంచి పలుకుబడిగలవాడు, కుటుంబస్థుడు, మతపరమైన బలీయమైన ఒప్పుదలలు లేక తీర్మానాలు గలవాడు. దేవాలయంలో అతని చూచి అతడు ఎందుకు అక్కడ ఉన్నాడో నీవు అడిగి యున్నట్టయితే, "నేను మరి ఎక్కడ ఉండాలి?" అంటూ అతడు ఆశ్చర్యపడినట్టు అడుగుతాడు. "తలుపులు తెరిచినప్పుడెల్ల అతడు అక్కడ ఉంటాడని." మనం ఆలాంటి వాడిని గూర్చి నేడు చెప్పవచ్చు. మరల, నేను చెప్పేదేమంటే, ప్రార్థించడానికి పరిసయ్యుడు దేవాలయానికి వెళ్లాడు.

**వ్యక్తిత్వం నెం. 2: సుంకరి**

మరోవైపు, ప్రార్థించడానికి సుంకరి కూడా దేవాలయానికి వెళ్లాడని తెలుసుకుంటే దిగ్భ్రమ కలుగుతుంది. దేవాలయంలో నీవు ఎదురు చూడని మనిషి ఎవరైనా ఉంటే, అతడు సుంకరియై యుంటాడు.

"సుంకరి" అనే పేరు తెలుగు పాఠకులకు బాగా పరిచయమైనదే.[14] ఇతడు "పన్ను వసూలు" చేసేవాడు లేక "సుంకం కట్టించు కునేవాడు." ప్రభుత్వపరమైన లంచగొండి తనపు ఉద్యోగాలు ఈలాటి పదాలతో సంబంధం కలిగియుండడం మామూలే. అదే సమయంలో, అమెరికాలో IRS[15] ఏజెంట్లు చెడు అభిప్రాయమును విడిచివెళ్ళారు. సుంకరులను గూర్చి ఒకటి రెండు మాటలు చెప్పడం ఇక్కడ అవసరం.[16]

పన్నులు వసూలు చేయడానికి రోములో వింతైన విధానాలు ఉండేవి. మామూలుగా చెప్పాలంటే, ఒక ప్రాంతానికి యింత మొత్తమని అధికారులు లెక్కలు కట్టిన మీదట, ఎక్కువ వేలం పాడిన వారికి పన్ను వసూలు చేసుకొనే హక్కు యిస్తారు. అంగీకరించినంత సొమ్ము రోముకు చెల్లించుతున్నంత కాలం, మిగిలినది వసూలు చేసికొనేవాడు తనవద్ద ఉంచుకోవచ్చు. వార్త పత్రికలు, రేడియోలు, టెలివిజన్‌లు లేని కాలంలో, వారు ఎంత కట్టవలసి ఉంటుందనేది బహుకొద్దిమందికి మాత్రమే తెలుస్తుంది. ఆలాటి పరిస్థితిలో సుంకరులు ఎక్కువ లాభం సంపాదిస్తుండేవారు.[17]

ఆ ఏర్పాటు అనేక అపనిందలకు తావిచ్చేది. ప్రజలను మోసగించడానికి సుంకరులకు వందలకొలది మార్గాలుండేవి. "భూమి సిస్తు ఉండేది ... తలపన్ను ఉండేది. వ్యక్తిగతమైన ఆస్తి పన్ను ఉండేది ... ఎగుమతి దిగుమతుల సుంకాలు ఉండేయి. ఓడరేవుల్లో, రోడ్లు మీద, వంతెనలమీద పట్టణపు గవునులవద్ద, యింకా ఆలాటివి ఎన్నో రకాల పన్నులు వసూలు చేస్తూ ఉండేవారు."[18]

యూదులకు సంబంధించినంత మట్టుకు, సాటి దేశీయుడు సుంకరి అయ్యాడంటే మాత్రం అతనిని వారు దేశద్రోహిగాను[19] దొంగగాను వారు గుర్తించేవారు. లూకా

18లోని సుంకరి తాను పాపియైనట్టు తనకుతాను చెప్పుకున్నాడు (13 వ.). ఆ విషయంలో ఎవడూ విభేదించడు (లూకా 19:5-7 చూడు). సుంకరి సమాజంలో మడ్డి, మురికిగా భావించబడి, గౌరవనీయులైన మనుష్యులచే విసర్జించబడేవాడు.[20] ఈలాటి వ్యక్తిని, నీకు పొరుగువాడుగా ఉండడానికి నీవు యిష్టపడక పోవచ్చు. అయినా – వింతల్లో, వింత – ప్రార్థించడానికి సుంకరి దేవాలయానికి వెళ్లాడు.

అతడు దేవాలయానికి ఎందుకు వచ్చాడో మనకు తెలియదు. అతడు అలవాటు ప్రకారం మాత్రం రాలేదనుకుంటే మనకు మంచిది. భక్తిహీనమైన జీవిత విధానానికి అలవాటు పడినవారు ఆరాధనకు హాజరయ్యే అలవాటు చేసికోరు. ఆరాధనా కార్యక్రమాలు వారికి ఇబ్బందిగా ఉంటాయి. అతడున్న పాపస్థితిని తెలపడానికి, దేవుని అవసరాన్ని ఎరిగించడానికి ఏదో పరిస్థితి అతనికి కలిగియుండవచ్చు: ఒకవేళ విపత్తే అతనికి సంభవించిందేమో, అతని ఆరోగ్యం దెబ్బతిందేమో, లేదా అతని ప్రియులలో ఎవరైనా తటాలున చనిపోయినందున జీవితమంటే డబ్బే కాదనే గుర్తింపుకు అతడు వచ్చి యున్నాడేమో. తన జీవితాన్ని పరీక్షించుకొంటూ, తాను కనుగొన్న దాన్ని యిష్టపడక నిద్రలేని, దీర్ఘమైన చీకటి రాత్రిని గడిపియున్నాడేమో. హేతువేమైయున్నా. సమాజం వెలివేసిన ఈ వ్యక్తి ప్రార్థించడానికి దేవాలయానికి వెళ్లాడు.

## రెండు ప్రార్థనలు

ఈ దృశ్యాన్ని నీ మనస్సులోనికి తెచ్చుకో.

> [మొదట, పరిసయ్యుడు ప్రవేశిస్తాడు] ప్రార్థనకు ఖచ్చితమైన సమయంలో. సమస్త నేత్రాలు అతని కనిపెట్టుతుండగా, [దేవాలయపు] హుందా చూపులతో అతడు మెట్లను రాసుకుంటూ పోయాడు. అతడు ఇశ్రాయేలు ప్రాంగణంలో ప్రవేశించి దహన బలిపీఠానికి చేరువయ్యాడు. నిటారుగా నిలబడి తన దీర్ఘమైన రక్షరేఖలను ప్రదర్శించుతూ, యితరులను చుట్టు పారజూచి, చిరపరిచితమైన కొన్ని మాటలను పలకడానికి అతడు సిద్ధపడ్డాడు.[21]

తరువాత సుంకరి ప్రవేశించాడు, ఏమీ ఎరుగనట్టుగా ఉండడానికి ప్రయత్నిస్తాడు ... జనుల కూటమిగుండా అతడు వెళ్లుతుండగా, ప్రజలు దూరంగా తొలిగిపోతారు.[22] ఇష్టంలేనట్టు ముఖాలు పెట్టి, "వాడికి యిక్కడేమి పని?" అన్నట్టు మాట్లాడుకుంటారు. ఆ మనుష్యుడు ఒక నిర్మానుష్యమైన చోటు చూచుకొంటాడు, తన తలదించుకొని ప్రార్థిస్తాడు.

### ప్రార్థన నెం.1: పరిసయ్యునిది

ఆ దృశ్యాన్ని మనస్సులో ఉంచుకొని, ఆ మొదటి మనుష్యుని గూర్చి ప్రభువు యిచ్చిన వర్ణనను పరిశీలించుదాం: "పరిసయ్యుడు నిలువబడి ... తనలో తాను ప్రార్థించుచుండెను" (లూకా 18:11ఎ). ప్రార్థించుటకు నిలిచెను అనేదానిలో ఏ

ప్రత్యేకతలేదు; ప్రార్థించడానికి అది సాధారణమైన తీరు (1 రాజులు 8:22; మార్కు 11:25). ఎక్కడ అందరికి కన్పిస్తాడో దాదాపు అతడు అక్కడ నిలచియుండవచ్చు (మత్తయి 6:5).

ఏదియెలాగున్నా, "తనలో తాను" అనే మాటల్లో ప్రాముఖ్యత ఉండవచ్చు. అంటే, ఆతడు మౌనప్రార్థన చేస్తున్నాడని దాని అర్థం కావచ్చు, కాని పరిసయ్యుని విధానం కాదు. ''విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుదురు" (మత్తయి 6:7[23]). ప్రార్థన సాధారణంగా దేవుని వైపుకు మళ్లించబడేది, అక్షరార్థంగా అతని వైపునకే మళ్లింపబడినట్టుంది.

ప్రార్థన మంచిగానే ఆరంభమయ్యింది: "దేవా, ... నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను" (లూకా 18:11బి). అది దేవుని గుర్తించి ఆయనకు స్తుతులు చెల్లించింది (మత్తయ 6:9; ఫిలిప్పీ. 4:6). పరిసయ్యుడు అక్కడే ఆగియున్నట్టయితే, అతడు "నీతిమంతుడుగా తీర్చబడి తనయింటికి వెళ్లియుండేవాడే" (లూకా 18:14) – అయితే ప్రార్థన కొనసాగింపబడింది.

"దేవా, ... నేను యితర మనుష్యుల" వంటివాడను కాను (11బి వచనాలు). అది నిజమే; అతని జీవిత విధానం సగటు కంటే శ్రేష్ఠమైనదే – లోకం దాన్ని ఎరగాలని అతడు కోరుతున్నాడు, తన మనస్సులోనికి వచ్చిన మనుష్యులను అతడు పేర్కొన్నాడు: "చోరులు, అన్యాయస్థులు, వ్యభిచారులు." (11డి వ.) అటు తరువాత అతడు చుట్టూ పారజూచాడు. చాలా దూరంలో, అతడు సుంకరిని చూచాడు. అతడు సుంకరియని యితనికి ఎలా తెలిసిందో నాకు తెలియదు. సుంకరి ప్రత్యేకమైన దుస్తులుగాని, లేక "నేను సుంకరిని"అని చూపే ఏ గురుతుగాని ధరించియుండక పోవచ్చు. లేదా తక్కినవారిమీద పరిసయ్యుడు ఎలా విరుచుకు పడ్డాడో అదే ధోరణిలో[24] "ఈ సుంకరి వలెనైనను" (11ఇ వ.) ఉండనందుకు అని అన్నాడు.

అదే ప్రాంతంలో నిలిచియున్న తనసాటి పరిసయ్యునిగాని లేదా దేవాలయంలో క్రమంగా కూడివచ్చేవారిని గాని "దూరముగా నిలుచుండి"న సుంకరియే అతనికి గుర్తుకు వచ్చాడు (13 వ.). మనుష్యులు శ్రేష్ఠులుగా కన్పించాలంటే, అంతకంటే శ్రేష్ఠులతో కాకుండ చెడిపోయినవారితో పోల్చుకుంటారు. "నీవు తీక్షణంగా కనుక చూడ గలిగితే నైతికంగా పోల్చుకోదగిన మరుగుజ్జును చూడగలవు" అని గ్లెన్ పేస్ అన్నాడు.[25]

తాను చేయని కార్యములేవో పేర్కొన్న మీదట, తాను చేయు కార్యాలను పరిసయ్యుడు పేర్కొన్నాడు: "వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నాను" (12 వ.). ఇతర సుగుణాలను ఆ జాబితాలో అతడు చేర్చియుండేవాడే. "ప్రార్థించుచుండెను" అనే క్రియావాచకం ఉపయోగించబడింది (11ఎ). అంటే, ఈ తీరులో అతడు ప్రార్థన చేస్తూ ఉన్నాడని భావం. "దీర్ఘ ప్రార్థనలు" చేయడం పరిసయ్యులకు యిష్టం (లూకా 20:47).

పరిసయ్యుని ప్రార్థనలో తప్పనేది లేనట్టు ప్రభువు శ్రోతలు భావించితే, అది నిన్ను ఆశ్చర్య పరచవచ్చు. మొట్టమొదట అతడు చెప్పినదంతా నిజమే అయి ఉండవచ్చు. నా స్నేహితులలో ఒకడు తన సాధనలను గూర్చి చెప్పినప్పుడు, "నేను కేవలం వాస్తవాలు

చెప్పుతున్నాను; డంబాలు చెప్పుకొనడం లేదు" అంటుండేవాడు. రెండవదిగా, యితరులవలే ఉండనందుకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించేది యూదుల వైదిక కర్మలకు సంబంధించిన ప్రార్థన ముందునుండి ఉంది, "తాను అన్యునిగాగాని బానిసగా గాని, లేక స్త్రీగా గాని సృజింపబడనందుకు యూదుల్లో పురుషుడు అనుదినం దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తాడు."[26]

పరిసయ్యుని ప్రార్థనలో తప్పేముంది? ఆ మనుష్యుడు దేనికొరకు ప్రార్థించడంలో తప్పి పోయాడో దానితో మొదలుపెట్టి, అనేక లోపాలను సూచించవచ్చు. తన పాపముల క్షమాపణకొరకు అతడు దేవుని వేడుకొనలేదు. దైవికమైన శక్తికి, నడిపింపుకు అతడు మనవి చేయలేదు. ఆ గదిలో మరోవైపునున్న ఆ పాపికి సహాయం చేయుమని ఆతడు దేవుని అడుగలేదు. అయినా, ప్రభువైన యేసు వాని ప్రార్థనలోని రెండు లోపాలను మాత్రమే ఎత్తి చూపారు: (1) "తామే నీతిమంతులమని తమ్మును నమ్ముకొని" (2) "యితరులను తృణీకరించు"కొందురు (18:9).

మొదటిగా, పరిసయ్యుడు "తన్ను తాను నమ్ముకొన్నాడు." ప్రార్థన ఆరంభపు పలుకులలో అతడు దేవుని గుర్తించినప్పటికి, ఆయనయందు తాను ఏ నమ్మికను వ్యక్తపరచలేదు – తన్నుతానే నమ్ముకున్నాడు. అతడు తన్నుతాను హెచ్చించుకున్నాడు (14 వ.).

దేవుని చిత్తాన్ని జరిగించాలనే హృదయపూర్వకమైన కోర్కె ఉండడంలో తప్పేమీలేదు (లూకా 6:46). ఉపవాసం చేయడంలోను, పదియవవంతు చెల్లించడంలోను ఆత్మ సంబంధంగా పరిసయ్యుడు "రెండవ మైలు వెళ్లాడంటే"[27] అందులో ఏ తప్పు లేదు (మత్తయి 23:23). అయితే తన కార్యములు దేవుని రుణస్థునిగా చేస్తాయనే తలంపు తప్పు. గత పాఠంలో నుండి ఈ వచనాన్ని జ్ఞాపకం చేసికో: "అటువలె మీరును మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత – మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడనెను" (లూకా 17:10). మనం రక్షింపబడాలంటే, మనం మనయందు నమ్మికయుంచుకొనలేం; మన నమ్మిక ప్రభువై ఉండాలి (సామె. 3:5).

పరిసయ్యుని ప్రార్థనలోని రెండవ ప్రాధానమైన తప్పేమంటే – "యితరులను తృణీకరించుట" (లూకా 18:9). "దేవా, … నేను యితర మనుష్యులవలే ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (11 వ.). "తక్కిన మనుష్యులవలె ఉండనందుకు నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను అనేది అక్షరార్థం".

ఇతర ప్రజలకంటె పరిసయ్యునికి అధికమైన నైతిక ప్రమాణాలున్నాయన్న విషయాన్ని మనం అంగీకరిస్తాం. ధర్మశాస్త్రం కోరిన వాటిని జరిగించడంలో యితరుల కంటే ఎక్కువ కఠినంగా ప్రయాస పడతాడనేది నిస్సందేహం. అయినా, తాను ఎవరికి ప్రార్థిస్తున్నాడో ఆయనతో తన్ను పోల్చుకుంటే అతడు కేవలం శూన్యుడు. "నీతిమంతుడు లేడు, ఒక్కడైనను లేడు" (రోమా 3:10).

ఒక ఉదాహరణ జ్ఞాపకం వస్తుంది: మా ప్రాంతంలో, చీమలలో చాలమట్టుకు ఎర్ర చీమలుంటాయి. కొన్ని ఎర్ర చీమలు దాదాపు అంగుళంలో నాల్గోవంతు

పొడవుంటాయి.[28] "చెక్కర చీమలు" అనేవి ఉంటాయి – చిన్నవి నల్ల చీమలు. ఇవి యింటిలో ఆహారం కొరకు దాడి చేస్తాయి.[29] ఎఱ్ర చీమ నల్ల చీమ దారిలో నిలిచియున్నాయనుకో. ఆ ఎఱ్ర చీమ తన నోరు తెరచి "ప్రభువా, నేను తక్కిన చీమలలా ఉండనందుకు నిన్ను స్తుతించుచున్నాను – కనీసం ఈ అల్పమైన నల్ల చీమలా ఉండనందుకు" అన్నదని ఊహించు. నేను పెద్దదాన్ని, బలమైన దానిని, సొగసైనదానను, అని అంటే ఎలాగుంటుంది? అంతలో ఒక యువకుడు నడుచుకొంటు వచ్చి ఆ రెండు చీమల మీద అడుగు వేసేటప్పటికి ఆ రెండు చప్పగా చచ్చి నేలను అతుక్కుపోయాయి. నా ఉదాహరణలోని పాయింట్ చాలా చిన్నది: ఎఱ్ర చీమ నల్ల చీమకంటే పెద్దదే కావచ్చు, కాని మనిషితో దాన్ని పోల్చితే అది బహు చిన్నది అత్యల్పమైనది. అలాగే, ఒకడు నైతికంగాను మతపరంగాను మరియొకని కంటే అధికుడే కావచ్చు, కాని మనమందరం విశ్వాన్ని ఏలే దేవునితో పోల్చుకుంటే "ఏమిలేనివారమే" (దానియేలు 4:35). "ఇతరులను తృణీకరించడం" ఎంత అవివేకమైయుంటుందో, యింకా ఏమని చెప్పుదాం.

**ప్రార్థన నెం. 2: సుంకరిది**

పరిసయ్యుని అహంభావాన్ని ప్రభువు సుంకరి వినయంతో తారతమ్యం చూపారు. తన అయోగ్యతను గుర్తించుతూ, సుంకరి నిలిచాడు "దూరంగానే" (లూకా 18:13ఎ). అతడు ప్రార్థించి చాలకాలమైయుండవచ్చు లేదా దేవాలయానికి వచ్చి అంతకంటే ఎక్కువకాలం కూడా అయ్యుండవచ్చు. "ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక" (13బి వ.). ప్రార్థించేటప్పుడు జనులు కొన్నిసార్లు ఆకాశంవైపు చూచేవారు (కీర్తన. 123:1, 2). అయితే, అతని పాపభారము క్రింద నిలిచి, సుంకరి తన తలను వంచాడు.[30] తాను రొమ్ము కొట్టుకొన్నాడు (లూకా 18:13సి). బహుగా దుఃఖాన్ని తెలిపే తూర్పు దేశీయుల విధానం (నహూము 2:7; లూకా 23:48).[31] తన ప్రార్థన వినబడుతుందా అనే ఆశ్చర్యం కూడా అతనికి కలిగియుండవచ్చు.

పరిసయ్యుని వలె అతడు దేవుని సంబోధించాడు, పరిసయ్యుని వలె అతని ప్రార్థన తన చుట్టే అల్లుకుంది – అయినా ఆ రెండు ప్రార్థనలు ఎంత వ్యత్యాసమైనవి! సుంకరి ప్రార్థన బహు అల్పమైనది. తెలుగులో:[32] "దేవా, పాపినైన నన్ను కనికరించుము!" (18:13డి).

అతనికి కొన్ని సుగుణాలున్నా, పరిసయ్యునివలె (అతడు) సుంకరి వాటిని ప్రస్తావించలేదు. అంతా చెడ్డవారై యుండేది కొద్దిమందే. అయితే, అతడు తన పాపజీవితాన్ని యిష్టపూర్వకంగా అంగీకరించి, ఏ విధమైన సాకులు చెప్పకుండా, తాను పాపినని ఒప్పుకున్నాడు.[33] తాను పాపినని ఒప్పుకొనడం కంటెను యింకా ఎక్కువగా అడిగాడు: "దేవా, పాపినైన నన్ను కనికరించుము" అని అడిగాడు. పాపజీవితానికి అతడొక గురుతుగా, పాపులందరిలో ప్రధానుడైనట్టు అతడు ఒప్పుకొన్నాడు. పాపులను గూర్చి మాట్లాడుతూ "అట్టివారిలో నేను ప్రధానుడను" అని ఒప్పుకొన్న పౌలుకు తాను బంధువుడైయున్నట్టు తన్ను కనుపరచుకొన్నాడు (1 తిమోతి. 1:15).[34]

మనుష్యులందరు పాపులే అనే దానిలో అతడు ఏ ఆదరణను కనుగొనలేదు (రోమా

3:23). తన్ను పోల్చుకొనడానికి గాను తనకంటే హీనమైన పాపిని కనుగొన అతడు ప్రయత్నించలేదు, "స్వనీతిపరుడగు ఈ పరిసయ్యునిలా ఉండనందుకు నిన్ను స్తుతించు చున్నాను" అని కూడా అతడు తలంచలేదు. పరిశుద్ధ దేవుని యెదుట తాను నిలిచి – నిరీక్షణలేని, నిస్సహాయుడు, నశించినవాడైయున్నట్టు తన్నుతాను చూచుకున్నాడు. అత్యున్నతమైన సింహాసనం మీద మహోన్నతుడు ఆసీనుడైన దర్శనాన్ని యెషయా చూచినప్పుడు: "అయ్యో, నేను అపవిత్రమైన పెదవులుగలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను: నేను, నశించితిని; రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని" అని ప్రవక్తయైన యెషయా విలపించాడు (యెషయా 6:1, 5).

ఆ సుంకరి ధనముకొరకో, ఘనతకొరకో, విజయంకొరకో, మంచి ఆరోగ్యంకొరకో, లేక ఈ జీవిత అవసరతలకొరకో ప్రార్థించలేదు. కేవలం కనికరం కొరకు విన్నవించుకున్నాడు: "దేవా ... నన్ను కరుణించుము" అని అతడు వేడుకున్నాడు. కనికరము కొరకైన మామూలు గ్రీకు పదం "కరుణించుము" అని తర్జుమాలో ఉపయోగించలేదు. "శాంతికరమై" యుండు అని తరచుగా తర్జుమా చేసే పదాన్ని అతడు వినియోగించాడు.[35]

"శాంతికరమై" అనే పదం "సమాధానపరచు" అనే భావాన్ని సూచిస్తుంది. ఈ పదాన్ని గూర్చి వివరంగా చదవడానికి సమయం చాలదు. కాని ప్రాయశ్చిత్తము అనే బైబిలు భావన యిందులో నింపబడింది. తన స్వభావమునుబట్టి, దేవుడు పాపమును సహింపజాలడు (రోమా. 1:18); పాపమును శిక్షించాలి (రోమా 6:23, గలతీ. 6:7). దేవుని ఉగ్రతను సమాధానపరచడానికి మనుష్యుని యందు ఏమీ లేదు, తానేమియు చేయలేడు (రోమా 1:18; 3:9, 10; యెషయా 64:6). పాపమునకు ప్రాయశ్చిత్తము చేయడానికి దేవుడు బలులను ఏర్పాటు చేశాడు. పాతనిబంధనలో, జంతు బలులు చేయబడ్డాయి (లేవీ. 1; 3–5; హెబ్రీ. 9:22 చూడు). క్రొత్త నిబంధనలో, పరిపూర్ణమైన కడాపటి బలిగా మన పాపములను భరించిన క్రీస్తు సిలువపై అర్పింపబడ్డారు (1 కొరింథీ. 15:3).

ప్రజల పాపముల కొరకు జంతు బలులు చేసే సమయంలో సుంకరి దేవాలయంలో ఉన్నందున. ఆ సంగతి అతని మనస్సునకు వచ్చి దానికి సంబంధించిన పదాన్ని ఉపయోగించాడని చెప్పబడింది.[36] ఏమైనా సరే, "ప్రాయశ్చిత్తము" అనే పదంలో, పాపము అత్యధికంగా పాపమైయున్నట్టు, క్షమాపణకొరకు తీవ్రమైన అవసరతను అతడు గుర్తించినట్టున్నాడు.[37] పాపదోషము యొక్క భారము క్రింద అణిగియుండి (కీర్తన. 40:12), ఉపశమనము కొరకు అతడు విలపించుతూ: "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అని వేడుకున్నాడు (లూకా 18:13).

మనలో ప్రతి ఒక్కడు పాపము చేసి "దేవుడనుగ్రహించు మహిమను పొందలేక" యుంటిమి (రోమా. 3:23). "మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు" (1 యోహాను 1:10). మనమందరము మరణమునకు అనగా దేవునితో

నిత్యమైన యెడబాటుకు పాత్రులమైయుంటిమి (రోమా 6:23ఎ; ప్రకటన 20:14). దేవుని పరిశుద్ధ తేజో మహిమ ప్రకాశించినప్పుడు, మనం చేయగలిగిందంతా: "దేవా, పాపులమైన మమ్మును కరుణింపుము" అని విలపించడమే.

## రెండు అవకాశ మార్గాలు

ప్రభువు ముగించినప్పుడు, "మీతో చెప్పుచున్నాను" అని అధికార పూర్వకముగా పలికారు (లూకా 18:14ఎ). "మనుష్యుల హృదయాలను చూపేవానిగా, నేను మీకు ఈ సంగతులు చెప్పుతున్నానని అర్థం. దేవుని మనస్సును ఎరిగిన వానిగా నేను చెప్పుచున్నాను."

### అవకాశ మార్గము నెం. 1: పరిసయ్యుడు

సమాజము దృష్టిలో బహుగా గుర్తింపు పొందిన పరిసయ్యుని ప్రభువు మొదటిగా చిత్రించారు, అయితే ముగింపులో ఆయన ఆ క్రమాన్ని మార్చి: "అతని కంటే ఇతడు [సుంకరి] నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని చెప్పారు" (14ఎ, బి, వ.). "ఇతరులను" గూర్చి నిర్లక్ష్యంగా మాట్లాడిన పరిసయ్యుడు "యితరుని" అంతస్థు పొందిన వాడయ్యాడు. "నీతిమంతుడుగా తీర్చబడకయే పరిసయ్యుడు తమ యింటికి వెళ్లాడు" అని 14వ వచనం గుప్తం చేసింది.

ఏ స్వయం సంతృప్తి స్థితిలో పరిసయ్యుడు దేవాలయానికి వచ్చాడో, "ప్రార్థనలేని ప్రార్థన" ప్రార్థించాడని ఎరుగకనే, అదే స్థితిలో తాను యింటికి తిరిగివెళ్లాడు. "ఆలకించు దేవుని చెవులలోనికి చొచ్చేదాని ముచ్చట ప్రక్కనుంచి."[38] అతని ప్రార్థన "ఎంత స్వయం పొగడ్తతో" నింపబడిందంటే, "అది ఆ చోటునుకూడా దాటి యుండదని" Michael Wilcock అన్నాడు. ధూపమువలే పైకి లేచేదానికి బదులు, పరిసయ్యుని ప్రార్థన తనకండ్లలో పడునట్లు "వెనుకకు [ఊదబడిన] విసరబడిన పొగవలె" ఉన్నదని Richard Trench వ్రాశాడు.[39]

తనతోతాను పూర్తిగా నిండినవాడై దేవునికి ఖాళీలేనట్టు అతడు అక్కడికి ఏతెంచాడు. "పూర్తిగా నిండియున్న పాత్రలో ప్రభువు ఏమియు పోయలేదు" అని R. C. H. Lenski అన్నాడు.[40] "తన్ను తాను హెచ్చించుకొనిన ప్రతివాడును తగ్గింపబడును" (14సి వ.) గనుక చివరిగా తన సృష్టికర్త ఎదుట నిలుచుండే పరిసయ్యుడు ఎంతగా దిగ్భ్రమ చెందియుంటాడో!

### అవకాశ మార్గము నెం. 2: సుంకరి

"దేవా, పాపినైన నన్ను కరుణింపుము" అని ప్రార్థించిన సుంకరి సంగతి ఏమీ? "నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెను" (14 వ.). అతని అపరాధములు తుడిచివేయబడ్డాయి, అతని అతిక్రమములు కడిగివేయబడ్డాయి, అతని పాపములనుండి అతడు కడుగబడ్డాడు (కీర్తన. 51:1, 2). "పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచియున్నాడు" (కీర్తన. 103:12).

“పరిసయ్యుడు గర్వంగా, మంచిగా ఫీలౌవుతూ వెళ్ళాడు. సుంకరి సమాధానంతో కూడ ఉత్తమమైన భావనతో వెళ్ళాడు.”[41]

“మరునాడు ఈ మనుష్యుడు మరోసారి తిరిగివచ్చాడు, కాని అతడు అదే విధానంలో తిరిగి రాలేదని నేను తలంచుతున్నానని” G. Campbell Morgan అన్నాడు.[42] అతడు మొదటి సారి పాపభారముతో వచ్చాడు. రెండవ మారు, పాపక్షమాపణతోను, కృతజ్ఞతతోను అతడు వచ్చియుంటాడు. తన్నుతాను తగ్గించుకున్న అతడు హెచ్చింపబడ్డాడు (18:14).

## ముగింపు

కొన్ని ప్రశ్నలకు యిది సమయం – ఈ ప్రశ్నలకు నేను నీకు జవాబు చెప్పలేను, నీవు నాకు బదులు చెప్పలేవు.

- ఈ కథ రెండు వ్యక్తిత్వాలను చిత్రిస్తుంది. నిన్నేది ప్రతిబింబిస్తుంది? రక్షణ అవసరం లేదు అనుకున్నవారిని ప్రభువు రక్షించలేరు.
- ఈ కథ రెండు ప్రార్థనలను తెలుపుతుంది. నీవు ప్రార్థించే ప్రార్థన ఏ రకమైన ప్రార్థనకు సమీపంగా ఉంది?
- ఈ కథ రెండు అవకాశాలను తెలుపుతుంది: హెచ్చించబడడం, అవమానపరచబడడం, “నేను ఈనాడు ఉన్నరీతిగానే దేవుని సముఖంలో నిలిస్తే, నాకు లభించేది ఏమైయుంటుంది?”

Dr. మెక్లోర్ కథను క్లోలిస్ జి. చాపెల్ చెప్పాడు.[43] నలభైసంవత్సరాలకు పైగా ఆ డాక్టరు రోగులకు స్వార్థరహితమైన పరిచర్య జరిగించాడు. అలసిపోయిన, అతడు కడకు అంతిమ దశను చేరుకున్నాడు. అతడు తన పాత స్నేహితుని పిలిపించుకొని తన తల్లి యొక్క బైబిలు చదువ మనవి చేసికొన్నాడు. తన స్నేహితుడు యోహాను 14ను తిప్పాడు. అనేకులకు సౌఖ్యం కలిగించిన ఆ లేఖన భాగము దగ్గర ఆ వైద్యుడు ఆపమన్నాడు. “అది నా యిష్టాలకు కాదు” అని అన్నాడు. “అది నాకు అందనిది. గ్రంథాన్ని పట్టుకో, పోయిన నెలలో ప్రతి రాత్రి నేను చదివిన లేఖన భాగాన్ని తెరుస్తుంది.” అతడు చెప్పినట్టే అతని స్నేహితుడు చేశాడు. లూకా 18:13 వద్ద బైబిలు తెరుచుకుంది. “అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు – దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను.” “అది నా కొరకు నావలె తన జీవిత అంతానికి చేరి తన్ను గూర్చి ఏ మంచితనం చెప్పుకోలేని పాపికొరకు వ్రాయబడియుండవచ్చు” లూకా 18:13 Dr. మెక్లోర్ కొరకు మాత్రమే గాక, అది నీ కొరకు నాకొరకు కూడా వ్రాయబడియుంది.

దేవుని కనికరం అక్కర లేనంత మంచివాడెవడు లేడు, దేవుని కనికరమును దాటి ఉండగలిగే ఏ చెడ్డవాడు లేడు. నీవు ప్రభువు[44] యొక్క ఆహ్వానానికి లోబడి రాగోరినట్టయితే, ఆయన కనికరమునకు నిన్ను నీవు పడవేసికో: “దేవా, పాపినైన నన్ను కరుణించు”మని వేడుకో.

# నోట్సు

నీవు దీన్ని పరిసయ్యుడు, సుంకరి అనే పేరుతో పిలువవచ్చు. క్లోవిస్ జి. చాపెల్ దీనిని "సార్వత్రిక ప్రార్థన" అని పిలిచాడు.

---

సూచనలు

[1]"పరిసయ్యుడు, సుంకరి ఉపమానం" అని అనేక సంవత్సరాలుగా పిలువబడింది. "సుంకరి" "పన్ను వసూలు" చేయువాడు. [2]లూకా 18:14బి సత్యాన్ని ప్రభువు నొక్కి చెప్పగోరారు (లూకా 14:11; మత్తయి 23:12 చూడు). [3]"సామాజిక అంతస్థు"ని చూపుతుంది. [4]భక్తిగలిగి సమీపంగా ఉన్న యూదులు దేవాలయానికి ప్రార్థన చేయవచ్చేవారు; దూరంగా ఉన్నవారైతే దేవాలయం వైపు తిరిగి ప్రార్థించేవారు. [5]నియమింపబడిన సమయాలుగాక యితర సమయాల్లో కూడా ప్రార్థించ వెళ్లేవారు. [6]యూదులు దేవాలయంలో ప్రార్థించే వేళలకు, అపో. 2 ట్రూత్ ఫర్ టూడే (జూన్ 1995): 3–4 చూడు. [7]"క్రీస్తు జీవితం, 1లో" దేవాలయపు పటము చూడు. [8]"క్రీస్తు జీవితం, 1లో" పరిసయ్యులను గూర్చిన చర్చను చూడు. [9]సువార్త రచనలు వ్రాయబడే సమయానికి (క్రీ.శ.60–65) వెలుపటను (అపో. 23:6) లోపటను (అపో. 23:6) పరిసయ్యులు సంఘాన్ని బాధించే వారైయున్నారు. గనుక పరిసయ్యుల యొక్క – దుర్మార్గతను పరిశుద్ధాత్మ ఆ లేఖికులకు బయలుపరచాడని కొందరు తలంచుతారు. [10]పరిసయ్యులందరి విషయంలో యిది నిజము కాదు (మత్తయి 23:14 చూడు).

[11]ధర్మశాస్త్రాన్ని నెరవేర్చిన వారెవరైనా ఉంటే, అది ప్రభువైన యేసు మాత్రమే. పరిసయ్యులు తమ సొంత విధానాల్లో దాన్ని నెరవేర్చ ప్రయత్నించారు. కొందరు నెరవేర్చినట్టు భావించినట్టున్నారు. [12]ప్రాయశ్చిత్త దినం దేవుడు ఏర్పరచిన ఉపవాస దినం. ఇదిగాక ప్రభువు వచ్చిన కాలానికి యింకా నాలుగు జాతీయ ఉపవాస దినాలను యూదులు చేర్చారు. [13]యూదుల పారంపర్యాన్ని బట్టి – మోషే సోమవారం సీనాయి కొండ ఎక్కి గురువారం నాడు దిగివచ్చాడు. [14]కొన్ని తర్జుమాలో "సుంకరి" అని, లేక "పన్నులు వసూలు" చేయువాడని వాడబడింది. [15]IRS అంటే "Internal Revenue Service" అని అర్థం. [16]"యజమానుని కలిసికో"లో సుంకరులను గూర్చిన చార్టును చూడు. [17]William Barclay, *And Jesus Said* (Philadelphia: Westminster Press, 1970), 101. [18]Neil R. Lightfoot, *The Parables of Jesus*, Part 2 (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 46. [19](రోమా ప్రభుత్వం) శత్రువుకొరకు అమ్ముడు పోయిన వాడు అని భావం. [20]"సుంకరులకును పాపులకును" యేసు స్నేహితుడైనందుకు ప్రజలు ఆశ్చర్యపడ్డారు (మత్తయి 11:19).

[21]Lightfoot, 46. [22]ఈ ప్రతిపాదన Clovis G. Chappell, *Sermons from the Parables* (New York: Abingdon-Cokesbury Press, 1933), 106 నుండి సేకరించబడింది. [23]మత్తయి 6:7 అన్యజనులను గూర్చి చెప్పుతుంది, కాని అనేకులు అన్యజనులను వెంబడించిన పరిసయ్యులను సూచిస్తుంది (లూకా 20:47) అంటారు. [24]కొంత హాస్యాన్ని జోడించడం అవసరమైతే "దేవుడికి తను ఎవరిని గురించి మాట్లాడేది తెలుసన్నది గ్రహించు" అని చేర్చు. [25]Glen Pace, "The Universal Prayer," sermon preached at the Judsonia church of Christ, Judsonia, Arkansas, 2000. [26]Geoffrey W. Bromiley, gen. ed., "Woman," *The International Standard Bible Encyclopedia*, rev. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 4:1093-94. [27]"రెండవ మైలు" పద ప్రయోగం మత్తయి 5:41 నుండి తేబడింది. [28]నేను వివరించిన చీమలు నా బాల్యములో చూచినవి. [29]చీమలకు బదులు నీ శ్రోతలకు పరిచయమున్న ఉదాహరణను ఉపయోగించు. [30]తలవంచి, కళ్ళు మూసుకొని పార్థించడం వాడుక. ఈ విధానం లూకా 18లో కనిపిస్తుంది, తలవంచుట వినయమునకును, కళ్ళు మూసుకొనుట ధ్యానం భంగం కలిగించేవాటిని తొలిగించుటకు సూచన.

[31]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 537. [32]గ్రీకులో ఈ ప్రార్థన అయిదు మాటలే కలిగియుంది. [33]"తన పాపాలు ఒప్పుకొన" వచ్చిన ఒక స్త్రీ, మరొక స్త్రీవైపు చూపుతూ "ఇదంతా ఆమె తప్పు" అని చెప్పిందని Glen Pace అన్నాడు. [34]1 తిమోతి.1:15 చూడు. [35]NASBలో Propitious అని సెంటర్ రిఫరెన్సులో ఉంది. [36]ప్రజలు సాధారణంగా ప్రార్థనకు దేవాలయానికి ఎప్పుడు వెళ్లేవారో అనే చర్చను చూడు. [37]రోమా. 7:13 చూడు.

[38]Michael Wilcock, *The Message of Luke: The Saviour of the World,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1979), 165. [39]Richard C. Trench, *Notes on the Parables of Our Lord* (Westwood, N.J.: Fleming H. Revell Co., 1953), 503. [40]R. C. H. Lenski, *The Interpretation of St. Luke's Gospel* (Minneapolis: Augsburg Publishing House, 1946), 906.

[41]Pace. [42]G. Campbell Morgan, *The Parables and Metaphors of Our Lord* (Westwood, N.J.: Fleming H. Revell Co., 1942), 242. [43]The original story was in a book titled *Beside the Bonnie Brier Bush*. Chappel's version is in *Sermons from the Parables,* 113-14. [44]క్రైస్తవేతరలకు (మత్తయి 16:15, 16). తప్పిన క్రైస్తవులకు (అపొ. 8:22) దేవుడు చెప్పిన అవసరమగు వాటిని చెప్పు.

